సాక్షి అనకాపల్లి

ఆదివారం। 29। జనవరి। 2023



శారదా పీఠంలో వేద ఘోష

శారదా పీఠంలో రథ సప్తమిని పురస్కరించుకుని అరుణ పారాయణ, సౌరయాగాన్ని విశేషంగా నిర్వహించారు. 8లో



పరిశోధనలతో ప్రగతి

విశాఖ: ఎన్‌జీఆర్‌ఐ చీఫ్ సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్ పాత్రో ఏయూ వచ్చారు. సంయుక్త పరిశోధనపై వీసీ ప్రసాదరెడ్డితో చర్చించారు.



తుదిపోరుకు జూనియర్స్

ఎస్పీఎల్ క్రికెట్ జూనియర్స్ పోటీలు తుది పోరుకు సిద్ధమయ్యాయి. శనివారం నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. 10లో

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అనకాపల్లి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94407 96001 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాయకరావుపేట	రూ. 1,400/-
నర్సీపట్నం	రూ.1,400/-
మాడుగుల	రూ. 1,600/-
అనకాపల్లి	రూ. 1,400/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
యలమంచిలి	రూ. 1,155/-
పెందుర్తి	రూ. 1,600/-
చోడవరం	రూ. 1,400/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

11న జాతీయ లోక్ అదాలత్



మాట్లాడుతున్న జిల్లా జడ్జి ఫణికుమార్

అనకాపల్లి టౌన్: రాజీ మార్గమే.. రాజమార్గమని, ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా 10వ అదనపు న్యాయమూర్తి, మండల న్యాయసేవామండలి చైర్మన్ ఎస్.ఎం. ఫణికుమార్ అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్, రెవెన్యూ, బ్యాంక్, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇతర వర్గాల ప్రజలు, ఇరువర్గాలు తమ అమూల్యమైన కాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి లోక్‌అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. క్షణికావేశంలో చిన్నచిన్న సమస్యలతో కోర్టు చుట్టూ తిరుగుతూ కాలాన్ని, నగదును వృధా చేసుకోవద్దని హితవు పలికారు. న్యాయ సలహా మండలి ఆధ్వర్యంలో లాయర్లను ఏర్పాటు చేసుకోలేని వారికి, ఉచితంగా లాయర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు న్యాయ సలహాలను కూడా అందిస్తామని తెలిపారు.

సెబ్ జిల్లా ఏసీగా రామచంద్రరావు



సాక్షి, అనకాపల్లి: జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) అసిస్టెంట్ కమిషనర్‌గా రామచంద్రరావు బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లా సెబ్ ఏసీగా పనిచేస్తున్నారు. ఈమేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

2న గ్రహణం మొర్రి వైద్య శిబిరం

తుమ్మపాల : వచ్చే నెల 2న గ్రహణం మొర్రి, గ్రహణశూల విద్యార్థులకు ఉచిత స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి తెలిపారు. పట్టణంలోని శ్రీగౌరీ గ్రంథాలయంలో ప్రభుత్వ సమగ్ర శిక్షణ, బసవతారకం స్మైల్ ట్రెన్ సెంటర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలోని 24 మండలాలకు చెందిన పాఠశాలల్లో బాధితులను గుర్తించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి, ఆ రోజు ఉదయం 9 గంటలకు తీసుకురావాలని కోరారు.

19 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

పాయకరావుపేట: ఈదటం, పాల్తేరు గ్రామాల్లో 19 మంది ఉపాధ్యాయులకు యలమంచిలి డిప్యూటీ డీఈవో డాక్టర్ ప్రేమ్‌కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు మండల విద్యాశాఖాధికారి కె.ఎస్.గాంధీ తెలిపారు. పాఠ్య ప్రణాళిక, డైరీ సక్రమంగా నిర్వహించకపోవడం, పరీక్ష పేపర్లను సక్రమంగా దిద్దకపోవడం తదితర కారణాల రీత్యా ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

అంగరంగ వైభవం.. గౌరమ్మ సంబరం



భక్తులతో కిక్కిరిసిన అమ్మవారి ఆలయం

అనకాపల్లి గవరపాలెం గౌరమ్మ జాతర శనివారం కోలాహలంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అమ్మవారి రథోత్సవాన్ని ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా విశాఖ, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాల నుంచి జనం పెద్ద ఎత్తున తరలి వచ్చారు. నూకాంబిక ఆలయ ఈవో చంద్రశేఖర్ గౌరమ్మకు సారె, పట్టువస్త్రాలు సమర్పించారు. బెంగాల్ లైటింగ్స్, నేల వేషాలు ఆకట్టుకున్నాయి. గవరపాలెంలోని ప్రతి వీధిలో ఒక వేదికను నెలకొల్పి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.



గవరపాలెం గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్


8లో

ప్రత్యక్ష నారాయణుడికి వందనం



దర్శనానికి బారులు తీరిన భక్తులు

రథసప్తమి సందర్భంగా అనకాపల్లి మండలం రాజుపాలెం సూర్యనారాయణ స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. విశాఖ ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో నిలిచారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, న్యాయమూర్తి గంగరాజు, ఎస్పీ గౌతమి సాలి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఉచిత ప్రసాద పంపిణీ చేశారు. మంత్రి అమర్‌నాథ్ సూర్యనారాయణస్వామి రథాన్ని ప్రారంభించారు. రథసప్తమి వేడుకల్లో భాగంగా ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సేవాదళ్ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



రాజుపాలెం సూర్యనారాయణమూర్తి

'పవర్' ఫుల్ పరిశ్రమలు

- 1500 ఎంవీఏ ఉత్పత్తి సామర్థ్యంతో ఏపీ ట్రాన్స్‌కో బృహత్తర ప్రణాళిక
- అచ్యుతాపురంలో 400 కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్ స్టేషన్‌కు ప్రతిపాదనలు
- రూ.550 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన
- ఇప్పటికే ఏపీఐఐసీ నుంచి 18 ఎకరాల సేకరణ
- రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద సబ్‌స్టేషన్ నిర్మాణం
- 2025 నాటికి పూర్తి చేసేందుకు ఏపీ ట్రాన్స్‌కో సన్నాహాలు

సాక్షి, అనకాపల్లి: విద్యుత్ వ్యవస్థలో ట్రాన్స్‌కో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. పరిశ్రమలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద 400 కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్‌ను అచ్యుతాపురంలో ఏర్పాటు చేసేందుకు ఏపీ ట్రాన్స్‌కో సమాయత్తమవుతోంది. వేసవిలో కూడా పవర్ హాలిడేకు ఆస్కారం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు ఈ సబ్‌స్టేషన్లు దోహదపడతాయి. దాదాపు రూ.550 కోట్లతో ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం ఇప్పటికే ఏపీఐఐసీ నుంచి 18 ఎకరాల స్థలాన్ని ఏపీ ట్రాన్స్‌కో కొనుగోలు చేసింది. సుమారు 1500 ఎంవీఏ (మూడు 500 ఎంవీఏ) ఉత్పత్తి సామర్థ్యం ఉంటుంది. ఇది పూర్తయితే ఇటు పరిశ్రమలకు, అటు కర్మాగారాలకు, చుట్టపక్కల గ్రామాలకు కూడా వోల్టేజి సమస్యలు లేకుండా మరింత నాణ్యమైన విద్యుత్ అందనుంది.

రాష్ట్రంలో తొలిసారిగా రెండు 400 కేవీ సామర్థ్యం కలిగిన గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరు జిల్లా తాళ్లయపాలెంలో, అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో వీటిని నెలకొల్పుతున్నారు. అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరాతోపాటు వోల్టేజి సమస్యలకు చెక్ పెట్టడం కొత్త పరిశ్రమల ఏర్పాటుకు దోహదపడనుంది.

అనకాపల్లి, విశాఖ జిల్లాలకు ప్రయోజనం

అనకాపల్లి జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉండడంతో ప్రతి ఏటా విద్యుత్ అదనపు లోడ్ పడుతుంది. గతంలో వేసవిలో పవర్ హాలిడే ప్రకటించాల్సిన పరిస్థితి ఎదురుకావడంతో పరిశ్రమలు చిన్నపాటి సమస్యలు ఎదుర్కొన్నాయి. ఇక వీటికి చెక్ చెప్పేందుకు ప్రభుత్వం కొత్త లైన్ల ఏర్పాటు, గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపడుతోంది. పాయకరావుపేట నుంచి పరవాడ వరకు ఎస్ఈజెడ్ ప్రాంతంలో అనేక పరిశ్రమలుండడంతో.. పారిశ్రామిక జిల్లాగా అనకాపల్లి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. కొత్త పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. అనకాపల్లికి పారిశ్రామిక పార్కు, ఆటోనగర్ రానున్నాయి. వీటికి భవిష్యత్తులో ఎటువంటి విద్యుత్ సమస్యలు ఎదురుకాకుండా ఈ కొత్త సబ్‌స్టేషన్ దోహదపడుతుంది. రాష్ట్రంలోనే పారిశ్రామిక అభివృద్ధి ఎక్కువగా ఉన్న అనకాపల్లి, విశాఖ జిల్లాలకు ఈ సబ్ స్టేషన్‌తో మరింత ప్రయోజనం కలగనుంది.



కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్ స్టేషన్ ఇన్నర్ వ్యూ (ఊహాచిత్రం)

రెండేళ్లలో పూర్తి



రాష్ట్రంలో అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. 400 కేవీ సామర్థ్యం గల సబ్‌స్టేషన్‌తో పరిశ్రమలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించగలుగుతాం. దీంతో వేసవిలో పవర్ హాలిడేకు కూడా ఆస్కారం ఉండదు. ప్రస్తుతం టెండర్ దశలో ఉంది. మరో రెండేళ్లలో పూర్తి కానుంది. దీంతో భారీ, చిన్నతరహా పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్ అందించగలుగుతాం. అచ్యుతాపురం సెజ్‌లో భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు రానున్న నేపథ్యంలో అక్కడ 400 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నాం.

– భాగ్యరాజు, ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ

1962కు ఫోన్ చేస్తే పశువులకు సంచార వైద్యం

- జిల్లాలో పశువుల వైద్యం కోసం 12 వాహనాలు సిద్ధం
- జిల్లా పశు సంవర్థక శాఖాధికారి ప్రసాదరావు




రైతులతో సమావేశమైన జిల్లా పశు సంవర్థక శాఖాధికారి ప్రసాదరావు

రోలుగుంట : టోల్‌ఫ్రీ నంబర్ 1962కు కాల్ చేస్తే చాలు పశువులకు సంచార వైద్యం అందుతుందని, ఇందుకు జిల్లాలో నియోజకవర్గానికి రెండు చొప్పున 12 వాహనాలను సిద్ధంగా ఉంచినట్టు పశు సంవర్థక శాఖ జిల్లా అధికారి బి.ప్రసాదరావు తెలిపారు. మండలంలోని కొండపాలెం రైతు భరోసా కేంద్రంలో శనివారం రోలుగుంట పశువైద్యాధికారి నూకేశ్వరరావు పశువులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ పశుపోషణపై అవగాహన కల్పించారు. అలాగే 60 శాతం రాయితీ ఇస్తున్న మిశ్రమ దాణాతో పశువులకు కలిగే మేలుపై వివరించారు. అలాగే ప్రజలకు 108 వాహనం మాదిరిగా పశువులకు కూడా సత్వర వైద్యం కోసం 1962 వాహనం ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. 1962 కు కాల్ చేస్తే చాలు మీ పశువుల చెంతకే వచ్చి, వైద్యం అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సదస్సులో గ్రామ ఉప సర్పంచ్ బంటు చిరంజీవి, రైతులు పాల్గొన్నారు.

శభాష్.. వెంకటేష్

- మైక్రో ఆర్టిస్ట్‌కు కలెక్టర్ అభినందన



వెంకటేష్‌ను అభినందిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

నక్కపల్లి: శభాష్ వెంకటేష్.. నీ కళాకృతులు, కళాఖండాలు చాలా బాగున్నాయి.. అంటూ కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు గట్టెం వెంకటేష్‌ను అభినందించారు. శనివారం కలెక్టర్ వెంకటేష్ ఇంటికి వెళ్లి అతను పెన్సిల్ ముల్లుతో తయారు చేసిన సూక్ష్మ కళాఖండాలను, పెయింటింగ్స్‌ను పరిశీలించారు. గిన్నిస్ బుక్‌లో, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి, రాష్ట్రపతి నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్న వెంకటేష్ గురించి పత్రికల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ శనివారం నేరుగా అతని ఇంటికి వెళ్లి అభినందనలు తెలియజేశారు. ఆర్కిటెక్చర్‌లో ఎంటెక్ చదివానని, అయినా కళపై ఉన్న మక్కువతో పూర్తి సమయం సూక్ష్మ కళకే కేటాయిస్తున్నానని వెంకటేష్ తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శాస్త్రి, ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ ఉన్నారు.

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు

- అట్టహాసంగా మొదలైన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు
- ప్రారంభోత్సవ సమావేశంలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



హాకీ స్టిక్‌లతో కలెక్టర్ రవి పట్టాన్ శెట్టికి స్వాగతం పలుకుతున్న క్రీడాకారులు



హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

యలమంచిలి : రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ బాలికల హాకీ టోర్నమెంట్‌ను కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి శనివారం యలమంచిలిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యాన్ని చూపాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. యలమంచిలి హాకీ మైదానం చక్కని వాతావరణంతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలోరాణించి జాతీయ జట్టు ఎంపికల్లో పాల్గొని రాష్టానికి, దేశానికి పేరు తీసుకురావాలని అభిలషించారు. అనకాపల్లి జిల్లా నుంచి ఆడుతున్న హాకీ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. హాకీ క్రీడకు పుట్టినిల్లయిన యలమంచిలిలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం హర్షణీయమన్నారు.

అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లా హాకీ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు ఆడారి వీరునాయుడు, యలమంచిలి హాకీ అసోసియేషన్ కన్వీనర్ కొఠారు నరేష్ మాట్లాడుతూ ఈ పోటీలకు ఆర్థిక సహాయం చేసిన వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ పోటీలను చూసేందుకు క్రీడాకారులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో మైదానానికి చేరుకుని చప్పట్లు, కేరింతలతో క్రీడాకారులకు ప్రోత్సాహాన్నిచ్చారు.

తొలిరోజు విజేతలు వీరే:

అనంతపూర్-బాపట్ల మధ్య జరిగిన పోరులో అనంతపూర్ బాలికల జట్టు 13–0 గోల్స్ తేడాతో విజయం సాధించింది. కాకినాడ-ఎన్టీఆర్ జిల్లా జట్ల మధ్య జరిగిన పోటీలో కాకినాడ జట్టు 3-0 గోల్స్ తేడాతో గెలుపొందింది. విశాఖపట్నం-ప్రకాశం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విశాఖపట్నం జట్టు విజయం సాధించింది. నెల్లూరుపై శ్రీకాకుళం జట్టు, గుంటూరుపై విశాఖ, ఎన్టీఆర్ జిల్లా జట్టుపై శ్రీ సత్యసాయి, ప్రకాశంపై తిరుపతి, పశ్చిమగోదావరిపై అనకాపల్లి, బాపట్లపై శ్రీకాకుళం జట్లు అలవోక విజయాలు సాధించాయి.



ఆదిత్యాయనమః గవరపాలెం కోలాహలం

- రాజుపాలెం సూర్యదేవాలయానికి పోటెత్తిన భక్తులు
- ఘనంగా రథసప్తమి వేడుకలు
- స్వామివారి సేవలో మంత్రి అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, న్యాయమూర్తి గంగరాజు



స్వామివారి దర్శనానికి వెళ్తున్న అనకాపల్లి కోర్టు న్యాయమూర్తి గంగరాజు



ఆలయం వద్ద కోలాటం ఆడుతున్న మహిళలు



స్వామివారి ఉత్సవ రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్



స్వామివారి దర్శించుకున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

అనకాపల్లి టౌన్: వెలుగుల రేడును దర్శించి భక్తులు పులకించి పోయారు. ఆదిదేవ నమస్తుభ్యం ప్రసీద మమభాస్కర.. దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే అంటూ పూజించారు. రథసప్తమి సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుంచే జీవీఎంసీ విలీన గ్రామమైన రాజుపాలెం బ్రహ్మాద్రిపై వెలిసిన సూర్యనారాయణస్వామి దేవాలయానికి పొటెత్తారు. విశాఖ ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో నిలిచారు. స్వామివారిని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ, అనకాపల్లి కోర్టు న్యాయమూర్తి గంగరాజు, ఎస్పీ గౌతమిసాలి, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ కొణతాల బాబూరావు ఆధ్వర్యంలో వారిని సత్కరించి, స్వామివారి విగ్రహాలను బహూకరించారు. కొత్తూరు నర్సింగరావుపేట నుంచి రాజుపాలెం వరకు వెళ్లే ప్రధాన రహదారి, తాడి నుంచి ఎరుకువానిపాలెం మీదుగా రాజుపాలెం వచ్చే రహదారితోపాటు మునగపాక మండలం నుంచి రామారాయుడుపేట వచ్చే రహదారి మీదుగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ పరిసరాల్లో ఉచిత ప్రసాదం పంచిపెట్టారు. దేవాలయం ఆధ్వర్యంలో సేవాదళ్ సభ్యులు భక్తులకు ఎక్కడికక్కడ సహకరించారు. ఇరుకైన రహదారి కావడంతో వాహనాలు అడ్డుగా ఉండడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. రూరల్ సీఐ రవికుమార్, ఎస్ఐలు సీహెచ్ నర్సింగరావు, డి.ఈశ్వరరావు నేతృత్వంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రథాన్ని ప్రారంభించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్...

రాజుపాలెం సూర్యనారాయణమూర్తి ఉత్సవ విగ్రహ రథాన్ని పరిశ్రమలు, ఐటీ, వాణిజ్యశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ శనివారం ప్రారంభించారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, కశింకోట మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, పార్టీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...

రథసప్తమి వేడుకల్లో భాగంగా ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జబర్దస్త్–2023 డైనమిక్ డ్యాన్స్, నమో వెంకటేశాయ నృత్య ప్రదర్శన, బుర్రకథ, భక్తి రంజని, శివ నృత్యం(అఘోరాల డ్యాన్స్), భక్తి రససంకీర్తన కోలాటం, కూచిపూడి క్లాసికల్ డ్యాన్స్ వంటి కార్యక్రమాలు జరిగాయి. తిమ్మరాజుపేటకు చెందిన సరిసా శ్రీనివాసరావు, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు.

- అంగరంగ వైభవంగా గౌరమ్మ జాతర
- అమ్మవారిని దర్శించుకున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్



గవరపాలెంలో ఏర్పాటు చేసిన బెంగాల్ లైటింగ్



గౌరీపరమేశ్వరుల ఉత్సవ రథాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరభద్రరావు



పులివేషాలు

అనకాపల్లి టౌన్: ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతిగాంచిన అనకాపల్లి గవరపాలెం గౌరీపరమేశ్వరుల జాతర శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తెల్లవారు జాము నుంచి అమ్మవారి కోవెలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరమ్మ దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. పట్టణంలోని ఏ వీధి చూసినా జనంతో కిక్కిరిసిపోయింది. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఉభయ గోదావరి జిల్లాల నుంచి జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. గవరపాలెంలో ప్రతి వీధిలో ఒక వేదికను నెలకొల్పి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గవరపాలెం ప్రతి వీధిలోనూ స్టేజ్ ప్రోగ్రామ్‌లతోపాటు, బెంగాల్ లైటింగ్ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొలుత మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు మంత్రిని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు అమ్మవారి రథ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

నూకాంబిక ఆలయం నుంచి పట్టువస్త్రాల సమర్పణ...

గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయ ఈవో చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దాడి జయవీర్ సారె, పట్టువస్త్రాలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. నూకాంబిక అమ్మవారి ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నేలవేషాలు..

కరీంనగర్, విజయనగరం, శ్రీకాకుళం, కేరళ, తమిళనాడు, హైదరాబాద్ కళాకారులతో పుణేబ్యాండ్, గారడీ, కేరళ వాయిద్యం, దాండియా, కాంతారా, గరగలు, తీన్‌మార్ డప్పులు, పులివేషాలు, బుట్టబొమ్మలు, కోలాట నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గవరపాలెంలోని 20 ప్రధానమైన కేంద్రాల్లో వివిధ సంఘాల నేతలు భక్తులకు అమ్మవారి ప్రసాదాలు పంచిపెట్టారు.

అమ్మవారిని దర్శించుకున్న నేతలు...

గౌరమ్మను మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, ఎన్టీఆర్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు దర్శించుకున్నారు.

30న తల్లి, నవజాత శిశువు సంరక్షణ విభాగం ప్రారంభం

అనకాపల్లి టౌన్: స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రిలో ఈ నెల 30వ తేదీన ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ఎనిమిది పడకల అధిక–ఆధారిత ఎం.ఎస్.సి.యు యూనిట్ (తల్లి, నవజాత శిశువు సంరక్షణ విభాగం) ప్రారంభిస్తున్నట్లు డీసీహెచ్ఎస్ కె.శ్రావణ్‌కుమార్ శనివారం పేర్కొన్నారు. నూతన భవనాన్ని రూ. 92 లక్షలతో నిర్మించామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎంలు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమలు, ఐటీ, వాణిజ్య శాఖ మంత్రి గుడవాడ అమర్‌నాథ్, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా M/s. హెటిరో ఇన్ఫ్రాస్ట్రక్చర్ సెజ్ లిమిటెడ్, నక్కపల్లి వారికి "పాత పైపు లైన్ స్థానంలో క్రొత్త పైపు లైన్ వేయుటకు (మెరైన్ డిస్పోసల్)" కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ద్వారా సి ఆర్ జెడ్ క్లియరెన్స్ లభించినది. ఈ అనుమతి పత్రాలను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి లేక పర్యావరణ అడవుల మంత్రిత్వ శాఖ యొక్క వెబ్ సైట్ https://parivesh.nic.in లో వీక్షించవచ్చును అని తెలియచేయడమైనది.

యాజమాన్యం
హెటిరో ఇన్ఫ్రాస్ట్రక్చర్ సెజ్ లిమిటెడ్

వేద ఘోషతో మార్మోగిన శారదాపీఠం



స్వామీజీ ఆశీస్సులు తీసుకుంటున్న బూడి ముత్యాల నాయుడు



మంత్రి రోజాకి జ్ఞాపికను అందజేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి

సింహాచలం : పెందుర్తి మండలం చినముషిడివాడలో వేద ఘోషతో విశాఖ శారదా పీఠం మార్మోగింది. పీఠం వార్షికోత్సవాల్లో భాగంగా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో రెండో రోజు శనివారం యజ్ఞయాగాదులు దిగ్విజయంగా జరిగాయి. సాయంత్రం శారదా స్వరూప రాజశ్యామల సమేత చంద్ర మౌళీశ్వరుల పీఠార్చనను ఘనంగా నిర్వహించారు. రాజశ్యామల అమ్మవారికి పంజాబ్ గవర్నర్ భన్వర్ లాల్ పురోహిత్, రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు, పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా , ఎమ్మెల్యే వరుదు కల్యాణి, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, తమిళనాడు గవర్నర్ రవీంద్ర నారాయణ రవి సందర్శించారు.

ఇళ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ అసంతృప్తి

- ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలని ఆదేశం
- చినదొడ్డిగల్లులో జగనన్న లేఅవుట్ పరిశీలన



చినదొడ్డిగల్లులో లేఅవుట్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

నక్కపల్లి: మండలంలో ఇళ్ల నిర్మాణాల పురోగతి బాగాలేదని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని చినదొడ్డిగల్లు జగనన్న లేఅవుట్‌ను శనివారం ఆయన పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదన్న నివేదికలు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించారు. చినదొడ్డిగల్లు లేఅవుట్ శ్మశానవాటికకు ఆనుకుని ఉండటం వల్ల ఇళ్లు నిర్మించుకోవడానికి ఆసక్తి చూపడం లేదని వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, ఎంపీడీవో సీతారామరాజు, గృహ నిర్మాణశాఖ అధికారులు వివరించారు. కొత్తగా ఎక్కడైనా స్థలాన్ని లేఅవుట్‌గా ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరారు. డొంకాడలో ఇదే పరిస్థితి ఉందని, లేఅవుట్‌కు రోడ్డు సదుపాయం లేదని, 15 సెంట్లు స్థలం కొనుగోలు చేసి రోడ్డు నిర్మిస్తే లబ్ధిదారులు ఇళ్లు నిర్మించడానికి ముందుకొస్తారని మరో వైస్ ఎంపీపీ వీసం నానాజీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎక్కడైనా లేఅవుట్లలో సమస్యలు ఉంటే ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ స్థలాలుంటే, సేకరించి ఇస్తామన్నారు. కొత్తగా స్థలాలు కొనుగోలు చేసి లేఅవుట్లు వేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. గతంలో లేఅవుట్ కోసం భూసేకరణ సమయంలోనే ఇటువంటి సమస్యలను గుర్తించి ఉండాల్సిందన్నారు. ప్రస్తుతం పంపిణీ చేసిన స్థలాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిశీలించి పరిష్కరించాలని ఎంపీటీసీలు ఈశ్వరరావు, తోట సత్తిబాబు కోరారు. దీనిపై తహసీల్దార్, ఎంపీడీవోలను పంపించి పరిష్కరిస్తానని, అప్పటికీ కాకపోతే డీపీవోను పంపిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఈవోపీఆర్డీ వెంకటనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ నీరజ, ఆర్ఐ ప్రసాద్, ఎంఈవో డీవీడీ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం పునఃప్రతిష్టకు రూ. 6 లక్షల విరాళం



రూ. 6 లక్షలు విరాళమిస్తున్న జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్

చోడవరం: ప్రాచీన దేవాలయాల్లో ఒకటైన చోడవరం స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్టకు జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్ రూ. 6లక్షలు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతిరావు, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ గూనూరు సత్తిబాబులకు విజయశ్రీకాంత్ దంపతులు శనివారం అందజేశారు. ఈ నెల 31న ఆలయ ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

HOME TUTIONS

- S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3841]

Real Estate

- నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-21539]

FOR SALE

- Highway Touch Land for sale. VUDA Approved. Corner plot 328 sq. yd. Polipalle, Tagarapuvalasa, Vizag. Direct Owner 90228 27708 [WB-50240]

FLAT FOR SALE

- Ready to occupy East Facing Flat 1080 Sft. 2 BHK with Car parking + Lift at Visalakshi Nagar @ 4,700/- Per Sft. Ph : 77029 10936, 63024 55349 [V- 776976]
- 2 BHK 1000 Sft, Lift Car Parking. 1 BHK 1000 Sft (700 + 300 Sft Open Area) W/F Recently Renovated @ MVP Colony. Ph : 91820 89704 [V- 10078]
- పెందుర్తి ప్రశాంతినగర్‌లో రూ.25లక్షలకే 2BHK ఫ్లాట్, N/F ఫైఫ్లోర్, కారుపార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం, మెయిన్‌రోడ్‌కు 400 మీటర్ల దూరంలో. ఫోన్ : 98663 21992 [V-3681]
- Ready to Occupy : 2BHK, 3BHK Flats in PVR Luxury Avenue Apartments Near Gayatri Engineering College, Astalakshmi Temple Back Side, DRK Raju Layout, Kommadi, Madhurawada. Ph : 89783 33888 [V-10077]

- DLX Flat For Sale. 1110 Sft. 2 BHK E/F, W/F, Nr.Sujathanagar, Very Close to BRTS Road. Ready to Occupy. Cont : 98666 66900, 97003 67967 [V- 10075]
- Mithilapuri Colony, Bindra Nagar. East & West facing Ready to occupy, 3 BHK Flats for sale. Ph : 81213 89579 [V- 5606]
- 3BHK, 1385 Sft., 3rd Floor, 47 UDA Clear title, Near R.K.Beach, Nowroji Road, Visakhapatnam. Furnished, Lift, Car Parking, Generater Available. Ph : 93481 26333 [V-776754]
- Madhurawada 1750 Sft Flats P.M.Palem, 1st Bus Stop, Sankitaka College Road, Ready to accupy. Ph: 9440129192, 9615566666. [C-781264]
- Two 3 BHK Flats Ready to occupy in Fifth floor for sale. Six years old building with good maintenance and amenities. TSR NRI COUNTY II, behind SkyLine Apartments, yendada. Flat No. 503 West Facing, 507 East. Contact : 90106 95599, 90594 99608. [WB-50448]

HOUSE FOR SALE

- House in 10.75 Cents in North - East corner in Commercial Area, Location : Narsipatnam, Venkunaidupeta - 1st Lane, 1st House. Ph : 93929 39255, 91214 51971 [V- 776977]
- Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780424]
- 3BHK, VUDA Deluxe House For Sale. 3000 Sft. With Car Parkings. Viratnagar Beside Teachers Layout, Sujathanagar. Ph : 98482 15235, 0891-2558326 [V-10017]
- Individual House 264sq.yds For Sale East Facing Three Floors MVP Colony Contact: 8555946476. [WB-50558]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

PLOTS FOR SALE

వైజాగ్, మధురవాడలోని లక్ష్మిరాజా లే అవుట్ నందు1293 Sq.Yards ఖాళీ స్థలం మరియు కాపులుప్పాడలోని VUDA లే అవుట్ నందు 676 Sq.Yards ఖాళీ స్థలం అమ్మబడును.
సంప్రదించండి:
9949992911

LAND FOR SALE

- విశాఖపట్నం జిల్లా హనుమంతువాక జంక్షన్‌లో కమర్షియల్ ల్యాండ్ 689 చ॥గ॥, దేవపాత్రుని పాలెంలో 200 చ॥గ॥ల మరియు 330 చ॥గ॥ల ప్లాట్లు, మధురవాడలో 287 చ॥గ॥, నవరవిల్లిలో 2,180 చ॥గ॥. సంప్ర : 77024 90127 [V- 776979]

PLOT / SITE FOR SALE

- నర్సీపట్నం - బలిఘట్టం - శ్రీరామ్‌నగర్ లే అవుట్‌లో 195 గజాలు (4 సెంట్లు) రెండు రోడ్ల కార్నర్, 40 ఫీట్ రోడ్డు & లంకెలపాలెం - అనకాపల్లి హైవేకి ఆనుకొని సుమారు 696 గజాలు (N/F). ఫోన్ : 98851 66445 [V- 775025]

PLOT FOR SALE

- పెందుర్తికి 5 కి.మీ దూరంలో గండిగుండం హైవేకి దగ్గరలో 60 గజాల బిట్లు, 5 బిట్లు కలవు. E/F, 1 బిట్ 4,50,000/- మాత్రమే (ఫైనల్ రేట్). ఫోన్ : 99897 22333 [V- 776980]
- షీలానగర్ STBL హోమ్స్ ఎదురుగా 105 Sqy., 150 Sqy., 174 Sqy. లో ఇండిపెండెంట్ ఇల్లులు మరియు డూప్లెక్స్ ఇల్లు, సూపర్ డీలక్స్ వర్క్స్‌తో అమ్మకమునకు కలవు. ఫోన్ : 98493 65999 [V- 776981]
- 308 Sq.yds, Muralinagar, 267 Sqyrds Seethammadhara, 720 Sqyrds NAD Jn., Plots for Sale, No Brokers, Direct Call : 92466 22549 [V- 775093]
- దువ్వాడకి 9 కి.మీ లో 150, 200, 300 గజాలు 10 బిట్లు గలవు. గజం 5 వేలు, ఉడా బిట్లు గజం 7 వేలు, డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 73864 14017 [V- 778228]
- మధురవాడ శివశక్తినగర్ లే-అవుట్‌లో Plot No.63, 225 చ॥గ॥ (45x45) North / East Corner స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 94403 43476, 94401 59702 [V- 775035]
- వైజాగ్ దాకమర్రి హైవే 1km, లే అవుట్ Plots 2x200 Sqyds గజం ధర 5k / Sqyd రిజిస్ట్రేషన్ ఇన్‌స్టాల్‌మెంట్ & లోన్ సదుపాయం కలదు. 9 సం॥లు పెరిగిన టేకు మొక్కలు ఫ్రీ. Best ఇన్వెస్ట్‌మెంట్. సంప్ర : 83419 45909, 77803 35868 [V-778226]
- 36 నెలల వాయిదాల్లో ఉడా ప్లాట్స్ కొత్తవలస VZM రోడ్‌లో మరియు Sun Ray రిసార్ట్స్ భోగాపురం దగ్గరలో రూ. 15,000/- గజం, లోన్ ఫెసిలిటీతో. ఫోన్ : 77993 34841 [V-1705]

- 2లక్షల 50 వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 5 లక్షలకే వుడా ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 775074]
- Commercial Plot For Sale. 195 Sqyards, North Facing Commercial VUDA Plot on 100 Feet Double Road at Kommadi Junction, Madhurawada. Ph : 98496 88299 [V- 3679]
- 107 Sq.Yds, East Facing Size (24x40) R.H. Colony. Vadalapudi Near Fish Market, Vizag. Contact : 98491 25474, 98491 64964 [V-11436]
- విజయనగరం, నరవ, వెంకటేశ్వర టౌన్‌షిప్ DTCP లేఅవుట్‌లో 202 Sq.yds (N) మరియు సారిక సిరి గార్డెన్స్‌లో 200 Sq.yds (S) అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. Cont: 9666191957 [S-1156459]

TO - LET

- Pitapuram Colony 3 BED Room, 2000 Sft, Flat Near Kalabharati. Ph : 96187 34041, 0891-2702902 [V- 5613]
- 2 B/R Flat at Kakaninagar Near to NH-5 Bus Stop, with Marble Floor, Wardrobes. Ph : 98664 44676 [V- 10090]
- 3BHK / 2000 Sft Spacious Accommodation at Aditya Fortune towers semi Fumished gated Community near Cricket Stadium with 2 Lifts, 2 car Parkings, swimming pool. Ph : 98499 89945 [V- 6046]

Services

ASTROLOGY

- మెట్టమొదటి సారిగా విశాఖపట్నంలో Astro Care 72 సంస్థ సైంటిఫిక్ వాస్తు మీద Dr. Sri Patnaik Narayan, MBA, Astro Numerologist , Dabagardens, Press Club నందు 29-01-2023న 4 PM TO 6 PM Seminarలో వాస్తులో కొత్తగా వచ్చిన సైంటిఫిక్ వాస్తు మీద అవగాహన సదస్సు ఉచితంగా నిర్వహిస్తున్నారు. వాస్తు మీద ఆసక్తి గలవారు ఈ నెంబర్‌కు 89779 38258 కాల్ చేసి Slot Book చేసుకోండి. [V-776852]
- ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు, ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో గాయిత్రి కాలేజ్, ద్వారకానగర్, అమర్‌కాన్వెంట్ స్కూల్, NAD కొత్తరోడ్. ఫోన్ : 99666 66659, 94413 89808. www.icasindia.org [V- 791822]

BUSINESS SERVICES

- Wise Consultants Offers 100 + Financial Products (Credit Cards, Investment), Mutual Funds, Real Estate, Professional, Analytical Advice on Primary / Secondary Deals Property Development Rent / Lease, Jobs. Call / Whatsapp : 89859 09777 [V- 2471]

CONSULTANCY

- US Based Company Seeking IT- Engineer's for US Project's H1B Sponsership available for qualified candidates for 2023 H1B quota. 9959925789, 9440113345. [HA-1498]

CATERING SERVICES

- ప్రభు కుకింగ్ & కేటరింగ్స్ (స్థాపితం 1993) : మీ వివాహాది శుభకార్యములకు, ఇతర అన్ని రకముల ఫంక్షన్‌లకు వెజ్ & నాన్-వెజ్ క్యాటరింగ్ చేయబడును. N.Raju : ఫోన్ : 98663 45299, 90632 45299, YSR : 98493 05985 [V-1708]
- కనకమహాలక్ష్మి కేటరింగ్: వివాహాది శుభకార్యములకు, ఇతర ఫంక్షన్‌లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్ర : కె.ఎస్. ప్రసాద్, మద్దిలపాలెం, వైజాగ్ : 93463 04680, 92471 29764 [V- 5612]

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4022]

INTERIORS

- Interiors at Low Budjet : HDHMR Both side Laminate Sft 460/-, Marine Grade Ply Sft 550/-, Semi Modular Kitchens@580/- With in City Limits Call us for Survey. Ph : 83408 86999 [V-775031]

OLD AGE HOME

- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49789, 90103 92178 [V- 775092]

Wanted

- రామ టాకీస్ ఏరియా ఆఫీస్‌లో గ్రాఫిక్ డిజైనర్ కావలెను, ఫోటో షాప్, పేజ్ మేకర్, కోరల్‌డ్రా అనుభవం ఉన్న డిజైనర్ కావలెను. జీతం : 15K to 25K ఫోన్ : 81253 60910 [V- 776982]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779862]
- Wanted Telecallers, Salary : 7,000/- to 10,000/- Min. Education : 10th, Inter, Address : Vidaynagar, Madhavadhara. Ph : 88976 58892, 95024 67713 [V- 776975]
- Wanted Restaurant Staff Exp. Supervisor, Waiters, Kitchen Staff, House keeping, MVP Colony. Ph : 88862 51253 [V- 10114]
- విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (M) & బెల్‌బాయ్స్ (M) కావలెను. జీతం : 7,000/- ఫోన్ : 92462 34599 [V- 2139]
- Wanted 4 Machine Operator, 2 Electrician for Paper Processing Plant in Pedagantyada Auto Nagar, Vizag. Contact : 97091 90368, Stay close by Candidates Preferred. [V- 5623]
- ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్ కలవు. సంప్ర : P.Sridevi - 94925 75803 [V- 2138]
- ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ J.Group కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18 to 30k, సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Qualification: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్ 9666688883. [HA-718]
- ప్రముఖ క్యాటరింగ్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన పార్టీ సూపర్‌వైజర్స్ మరియు స్టోర్ కీపర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 93463 04680 [V- 5622]
- Wanted Teachers to Teach Extra Sections of NUR, LKG, UKG and English for Classes 5 to 8. SREENIDHI English Medium School, Opp : Police Quarters, Allipuram. Ph : 97038 22480 [V-3378]
- 10th, Inter, ITI, డిప్లొమా, మెకానికల్, ఎలక్ట్రికల్, CNC Jobs అనుభవం బట్టి జీతం 20వేలు వరకు. బయోడేటా, ఆధార్‌కార్డ్, వాట్సాప్ చేయండి. CISS, Vizag. Whats App : 77029 59468 [V- 693]
- మధురవాడ దగ్గరలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 11వేలు నుంచి 15వేలు. డ్యూటీ 8 గం॥లు. వయస్సు : 50 వరకు. ఫోన్ : 97051 56333, 97057 67888 [V-1714]
- Unisex Hairdresses -2 No. Sal : 20k- + Incentives, Gent Hairdresses -1 No. Sal : 15k/- + Incentives, Beautician-2 No (F) Sal : 15k + Incentives, Minimum Exp : 3y Condition Apply. Ph : 73000 11109 [V-776974]
- సీతమ్మధారలో లేడిస్ బ్యూటిపార్లర్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన బ్యూటీషన్ కావలెను. ఫోన్ : 83746 02666 [V- 775088]
- Looking for Educated and Experienced Personnel for the following roles in Reputed Sweets Shop & Backery. Store Manager, Chshier, Accountent Eligible Candidates please Cont : 88894 19999 [V-778122]
- ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వస్తువులు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Freshers కూడా సంప్రదించండి. (టూ వీలర్ ఉంటే మంచిది). ఫోన్ : 78010 08940 [V- 775034]
- వైజాగ్ క్రైస్తవ బుక్‌షాపులో పనిచేయుటకు 30 సం॥రాల క్రైస్తవ స్త్రీలు కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ & కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి. జీతం : 10K. ఇళ్ళు ఇవ్వబడును. ఫోన్ : 98862 68791 [V- 775033]
- ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు స్త్రీ . పురుషులు కావలెను. మరియు వంట మాష్టార్ కావలెను. ఫోన్ : 81794 39944 [V- 4009]
- Wanted Female Staff And Working Partner for A Matrimony Consultancy at MVP, Need Good Communication Skills with Computer Knowledge. Ph : 89776 36385 [V- 10076]
- మధురవాడ ఐటీ పార్క్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 8గం॥లు, 12గం॥లు. Salary + PF + ESI సదుపాయం కలదు. ఫోన్ : 83099 83483, 96525 49153 [V-3680]

CHANGE OF NAME

I, KOLLI SREELAKSHMI, W/o. KOLLI SUDHAKAR, residing at D.No. 2-216/1, Reliance Tower, Saradanagar, Narsipatnam, Anakapalli District, AP. Have changed my Name from KOLLI SREELASKHMI (Old Name) to KOLLI SREELAKSHMI (New Name) Hence after all my documents and Correspondence will be continue with my New Name KOLLI SREELAKSHMI.

- విక్రాంత్ సెక్యూరిటీ : దువ్వాడ VSEZలో పనిచేయుటకు 10th పాసై 40సం॥లోపు గల సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం + ESI, PFతో కలిపి రూ. 15,000/-. వసతి కలదు. ఫోన్ : 91001 03011, 93810 02237 [V- 1715]
- వైజాగ్ ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు కుక్స్, నర్సులు, కేర్‌టేకర్స్, ఆయాలు, వార్డ్ బోయ్స్ కావలెను. జీతం + వసతి + భోజనం కల్పించబడును. ఫోన్ : 92906 35086 [V- 3840]
- మార్కెటింగ్ బాయ్స్, ఆయాలు, సెక్యూరిటీ గార్డులు, ఫీల్డ్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, హౌస్ కీపింగ్ లేడీస్ కావలెను. సంప్ర ✆ 88977 16399 [B-821]
- విశాఖపట్నం ఇస్కాన్ టెంపుల్ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ 25 మంది కావలెను. 5'.6" ఎత్తు, 10 పాస్ / ఫెయిల్ ఉచిత నివాసం, భోజనం, జీతం: 15,000/- PF & ESI ✆ 70939 31732 [B-1226255]
- హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16,000/- ✆ 96405 28899, 96406 48899 [B-815]
- విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]
- Marketing Executives for Promotions our Building Material Products in Vizag, Attractive Salary + Incentives. Ph: 9160099993 [H-786828]

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అనకాపల్లి	:9010546644
యలమంచిలి	:9951602901
చోడవరం	:9010210265
నర్సీపట్నం	:9010234557
పాడేరు	:9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

గంగ పరదేశమ్మ ఆలయానికి భూమిపూజ



ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కొణతాల రఘునాథ్ దంపతులు

అనకాపల్లిటౌన్ : గవరపాలెం గంగ పరదేశమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి వ్యాపారవేత్త కొణతాల రఘునాథ్ దంపతులు శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తమవంతు పూర్తి సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. భావితరాలను దృష్టిలో పెట్టుకొని ఆలయాన్ని నిర్మించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు పొలిమేర గోపి, సంతోష్, కొణతాల రమణబాబు, కాండ్రేగుల నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు వినతి



దోమల నివారణపై జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆప్ నాయకులు

తుమ్మపాల : పట్టణంలో దోమల నివారణ, రోడ్ల మధ్యలో మొక్కల పెంపకంపై చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నాయకులు శనివారం జోనల్ కమిషనర్ వెంకటరమణకు విన్నవించారు. దోమల నివారణ మందులు పిచికారీ చేసేందుకు 12 మంది సిబ్బంది కావాల్సి ఉండగా, కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారని తెలిపారు. దీంతో వీరు తమ పరిధిలో దోమల నియంత్రణ చర్యలు చేపట్టలేకపోతున్నారని పేర్కొన్నారు. రోడ్ల మధ్యలో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయని, వాటికి నీటిని అందించి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఆప్ జిల్లా నాయకులు కొణతాల హరనాథ్‌బాబు, సీహెచ్ శ్రీనివాసరావు, కేవీ రమణ పాల్గొన్నారు.

ఘనంగా తీర్థ మహోత్సవం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలం నడింపల్లిలో శనివారం అభయాంజనేయ స్వామి తీర్థాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే స్వామి వారిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన కోలాటాలు, తోడపెద్దు సేవ, చిటికెలు ఆకట్టుకున్నాయి.

అనకాపల్లి సినిమాలు

ధమాకా	- రాజా
సిందూరం	-సత్యనారాయణ స్క్రీన్-1
పఠాన్	-సత్యనారాయణస్క్రీన్-2
18 పేజెస్	-షిర్డిసాయి
పఠాన్	-పర్తిసాయి
వీరసింహారెడ్డి	-వెంకటేశ్వర
హంట్	- శ్రీసత్య
వాల్తేరు వీరయ్య	- రామచంద్ర

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శుక్రవారం 12,006 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్	3,530	4,300
మొదటి రకం	2,990	3,520
రెండో రకం	2,840	3,210
మూడో రకం	2,700	2,860

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 35 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-6 యూనిట్లు , బీ పాజిటివ్-11 యూనిట్లు, బీ నెగిటివ్-1 యూనిట్, ఓ పాజిటివ్-10 యూనిట్లు, ఓ నెగిటివ్-4 యూనిట్లు, ఏబీ పాజిటివ్-3 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9182834480)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 323 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న 216 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ(9441108144)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601
సాక్షి

త్రిమూర్తంచ దివాకరః

రథ సప్తమి.. సూర్య భగవానుడి పుట్టిన రోజు. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యుడికి ఈ రోజు ప్రత్యేకంగా పూజలు చేస్తారు. నవ గ్రహాల్లో సూర్యదేవుడిది ప్రత్యేక స్థానం. పుడమి తల్లిపై ఆయన వెలుగుల వల్లే జీవ వైవిధ్యం సాధ్యమవుతోంది. నవగ్రహ స్తోత్రంలో ఆదిత్యాయచ.. అంటూ తొలుత సూర్యభగవానుడినే ప్రార్థిస్తాం. అలాంటి పుణ్యదినం కావడంతో శనివారం పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇల్లూ ఆ ప్రత్యక్ష నారాయణుడి భక్తిపారవశ్యంలో ఓలలాడింది.

- ఊరూవాడా రథసప్తమి వేడుకలు
- భక్తులతో కిక్కిరిసిన సూర్యదేవాలయాలు



మహా సౌర హోమం చేస్తున్న ఆలయ అర్చకులు

అనకాపల్లిటౌన్/తుమ్మపాల/కశింకోట : బ్రహ్మస్వరూపముదయాత్.. మధ్యాహ్నేతు మహేశ్వరం.. సాయం ధ్యాయేత్ సతా విష్ణుం.. త్రిమూర్తంచ దివాకరః అంటూ.. రథసప్తమి పూజల్లో భక్తులు పరవశించిపోయారు. తొలి వేకువ నుంచే



సూర్యనారాయణస్వామిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ నేత దాడి రత్నాకర్

సూర్యదేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గృహాల్లో రథసప్తమి చేసుకునే భక్తులు జిల్లేడు ఆకులు నెత్తిన పెట్టుకుని, అభ్యంగన స్నానమాచరించి, చిక్కుడుకాయల రథం, చిక్కుడు ఆకులో పాయసం నివేదించి, ప్రత్యక్ష నారాయణుడిని మనసారా ప్రార్థించారు.

- రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సుంకరమెట్ట శ్రీసూర్యనారాయణస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో శ్రీధర్, కార్యదర్శి కె.ఆదినారాయణ ఆయనకు స్వాగతం పలికి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిలపరశెట్టి బాబీ పలువురు నాయకులు ఉన్నారు.
- కశింకోట మండలంలోని వెదురుపర్తి గ్రామంలో వెలసి ఉన్న సూర్యనారాయణస్వామి ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పూలమాలలు, నూతన వస్త్రాలతో అందంగా అలంకరించారు. పూజలు చేశారు. పాయసాన్ని పంపిణీ చేశారు. స్థానికులతోపాటు కశింకోట చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు దర్శించారు. అర్చకుడు శంకరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



వెదురుపర్తిలో సూర్యనారాయణస్వామికి విశేష పూజలు

చింతామణి దత్త క్షేత్రంలో..

జీవీఎంసీ విలీన గ్రామమైన సిరసపల్లి చింతామణి దత్తక్షేత్రంలో రథసప్తమి వేడుకల్లో భాగంగా సూర్యనారాయణస్వామి విగ్రహానికి క్షీరాభిషేకము, అష్టోత్తర శతనామార్చన, నీరాజన మంత్రపుష్పం, మహా సౌర హోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు మూర్తి ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

- 102, 104 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారమీయండి
- ఆర్డీవో ఏజీ చిన్నికృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నికృష్ణ

తుమ్మపాల : ఆడ పిల్లలు సృష్టికి మూలం. గర్భస్త పిండ పరీక్షలు చేసి ఆడపిల్లలను అంతం చేయడం హీనమైన చర్య అని ఆర్డీవో ఏజీ చిన్నికృష్ణ అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయంలో శనివారం జరిగిన పీసీ అండ్ పీఎన్‌డిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి మొదటి సారి మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా, రెండోసారి చేస్తే ఐదేళ్ల జైలు, రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకు జరిమానాతో పాటు వారి గుర్తింపు రద్దు చేయబడుతుందన్నారు. ఆడపిల్లలతోనే సమాజం వృద్ధి చెందుతుందని, వారిని కడుపులోనే అంతం చేయడం పాశవికమన్నారు. స్కానింగ్ సెంటర్‌లపై నిఘా పెట్టాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు డీఎంహెచ్‌వో శారదాబాయి మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్ష చేసిన వారు, చేయించుకున్నవారు, ప్రోత్సహించిన వారు.. అంతా శిక్షార్హులేనన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు సమాచారం తెలిసిన వారు 102, 104 టోల్‌ఫ్రీ నెంబర్లకు, pcpndt.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనకాపల్లి డివిజన్‌లో 37 స్కానింగ్ సెంటర్లు అనుమతిపొందినట్లు తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా గృహ సందర్శకులు ఆడపిల్ల సంరక్షణ ప్రాముఖ్యతను ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీపీ వి.రాజరాజేశ్వరి, వైద్యవిధాన పరిషత్ డాక్టర్ విజయశంకర్, డీఎంఈవో ఝాన్సీరాణి, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు



ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పిల్లలతో నిరసన

తుమ్మపాల : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం గవరపాలెం పార్కు సెంటర్ వద్ద సంతకాల సేకరణ జరిగింది. గౌరీపరమ్వేరుల మహోత్సవం సందర్భంగా తరలివచ్చిన ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తున్నట్లు సీఐటీయూ నాయకులు వి.వి.శ్రీనివాసరావు, గనిశెట్టి సత్యనారాయణ తెలిపారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు పిల్లలతో నిరసన చేపట్టారు. ఎంతో మంది బలిదానంతో ఏర్పడిన స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ నుంచి కాపాడుకోవాలన్నారు. ప్రైవేటీకరణ పేరిట బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఎ.బాలకృష్ణ, చలపతి, రాజు, సురేష్ పాల్గొన్నారు.

మమ్మేలు మా అమ్మ గౌరమ్మ తల్లి



గౌరీపరమేశ్వరులకు సారె, పట్టువస్త్రాలు సమర్పించిన నూకాంబిక ఆలయ ఈవో చంద్రశేఖర్



కాళికాంబల మధ్యన శివుడు, వెనుక కాంతార వేషధారులు



విద్యుత్ దీపాలతో శివాలయం ఆకృతిలో ముఖద్వారం

ఉత్తరాంధ్రలో పేరెన్నికగన్న ఉత్సవాల్లో గవరపాలెం గౌరీపరమేశ్వరుల పండగ ఒకటి. శనివారం అంగరంగ వైభవంగా గౌరీపరమేశ్వరుల మహోత్సవం జరిగింది. ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవరపాలెంలో భారీగా ఏర్పాటు చేసిన విద్యుత్ సెట్టింగ్‌లు, కేరళ, తమిళనాడు, పూణే, తెలంగాణతోపాటు మన రాష్ట్రానికి చెందిన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతుల్ని ఎంతగానో అలరించాయి.

– అనకాపల్లి టౌన్

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మళ్ల బుల్లిబాబు

కశింకోట : కశింకోటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి జాతీయ రహదారి వరకు నిర్మించనున్న తారు రోడ్డు పనులు శనివారం చేపట్టారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మంజూరు చేసిన సుమారు రూ.70 లక్షల అంచనా నిధులతో పనులు నిర్వహిస్తున్నారు. దీనిలో తొలి విడతగా రూ.20 లక్షలు మంజూరైనట్టు వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రజల వినియోగానికి తీసుకొచ్చేలా కృషిచేస్తామన్నారు.

శరవేగంగా ఇంటింటికీ కుళాయి పనులు



తాళ్లపాలెంలో పైపులైన్ ఏర్పాటుకు పొక్లెయిన్‌తో తవ్వకాలు

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం కూడలిలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల కోసం పైపులైన్ ఏర్పాటుకు శనివారం తవ్వకాలు చేపట్టారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.20 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం భూగర్భంలో పైపులైన్ వేయడానికి పొక్లెయిన్‌తో తవ్వకపు పనులు ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యురాలు లగిశెట్టి భవాని, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్ పనులను పర్యవేక్షించారు.

చేతి వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి



కరపత్రం విడుదల చేస్తున్న చేతివృత్తిదారుల సంఘం సభ్యులు

అనకాపల్లి రూరల్: ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న చేతి వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ చేతివృత్తిదారుల సంఘం సమన్వయ కమిటీ సభ్యులు కోరారు. సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఈ నెల 30న విజయవాడ మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ గంటా శ్రీ రామ్, ఏపీ గౌరైల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉరిగిటి శివ సూర్యనారాయణ, ఏపీ మత్స్యకార సంఘం జిల్లా కార్యదర్శి చోడపల్లి గంగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అనకాపల్లి దొడ్డి రామునాయుడు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో విజయవాడలో జరిగే సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. చేతి వృత్తిదారులకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ ఇవ్వాలని, తమ కార్పొరేషన్‌కు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, విధి నిర్వహణలో మరణించిన చేతి వృత్తిదారుల కుటుంబానికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, చేపల వేట నిషేధ భృతిని రూ.20 వేలు చేయాలని, డీజిల్‌పై సబ్సిడీ పెంపు తదితర డిమాండ్లతో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చింతకాయల శివాజీ పాల్గొన్నారు.

4న మునగపాకలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

మునగపాక: మండల కేంద్రం మునగపాకలో వచ్చే నెల 4న గౌరీ పరమేశ్వరుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవకమిటీ చైర్మన్ పెంటకోట ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చేనెల 1వ తేదీ సాయంత్రం గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షుడు పొలిమేర అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు టెక్కలి కొండలరావు,పెంటకోట సత్యనారాయణ,కార్యదర్శి ఆడారి అప్పలనాయుడు,కోశాధికారి పొలిమేర కృష్ణ,సహాయ కార్యదర్శులు శ్రీకాంత్,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం



వాడ్రాపల్లిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో రవికుమార్

మునగపాక: జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో పి.రవికుమార్ కోరారు. మండలంలోని వాడ్రాపల్లిలో జగనన్న లే-అవుట్‌ను శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో సమావేశమయ్యారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇక్కడ తాగునీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈవోఆర్డీ ఈశ్వరరావు, వెలుగు ఏపీఎం కొండమ్మ, పంచాయతీ కార్యదర్శి సునీత, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు భువనేశ్వరీదేవి అధివాస మహోత్సవం



సబ్బవరం: మండలంలోని ఆరిపాక శివారు మణిపురంలో కొలువైన భువనేశ్వరీదేవి అమ్మవారి అధివాస మహోత్సవం ఆదివారం నిర్వహించేందుకు శ్రీ భువనేశ్వరీ దేవి ఆరాధనా పీఠం సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. మండలం రోజులకు (41 రోజులకు) ఒకసారి వచ్చే ఆదివారం ఈ అధివాస మహోత్సవాన్ని నిర్వహిస్తారు. ఒక్కో అధివాసంలో ఒక్కో పత్రితో అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. ఈ వారం వాకుడు(బృహతి) పత్రితో పూజ నిర్వహించనున్నారు. ముందుగా వేదపండితుల మంత్రోచ్చరణలతో అమ్మవారికి మంగళస్నానాలు చేయించి, దివ్య పంచామృతాలతో అభిషేకించి, కర్పూరాది సుగంధి, గంధాదులతో అమ్మవారిని అలంకరిస్తారు. అదేవిధంగా అమ్మవారి సన్నిధిలో మధ్యాహ్నం భారీ అన్నసమారాధన చేయనున్నారు.

అప్రోచ్‌రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

మునగపాక: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. మండలంలోని తోటాడ పంచాయతీ త్రిమూర్తుల ఆలయ సమీపంలో గతంలో డెయిరీ నిధులతో నిర్మించిన బ్రిడ్జికి ఇరువైపులా రూ.6 లక్షలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శనివారం ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలవుతున్నాయన్నారు. రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేతలు షేక్ ఇస్మాయిల్, దొడ్డి బాలాజీ, వైఎస్సార్‌సీపీ మండల కోశాధికారి మళ్ల ఈశ్వరరావు, వార్డు సభ్యులు బుద్ద రవి, మహాలక్ష్మినాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ, మళ్ల రవి, సూర్యనారాయణ, శేషు, గంగాజీ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గొర్లి సూరిబాబు

అనకాపల్లి రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఎంపీపీ గొర్లి సూరిబాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో కె.ధర్మారావు శనివారం సమీక్ష జరిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రజలకు సకాలంలో సేవలందేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని ఎంపీపీ సూరిబాబు సూచించారు. వీధికాలువలు, రహదారుల నిర్వహణపై చర్చించారు. ఈ సమీక్షలో పెద్దాడ రామ్ శంకర్, మంత్రి సత్తిబాబు, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈలు, పలు శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఫార్మాసిటీలో భద్రతా ప్రమాణాలు పాటించాలి



సింహాద్రి కూడలిలో ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

పరవాడ: జేఎన్ ఫార్మాసిటీలో భద్రతా ప్రమాణాలు అమలు చేస్తూ కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సింహాద్రి కూడలిలో కార్మికులతో కలిసి శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడుతూ ఫార్మాసిటీలో ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలపై అధికారులు నిర్వహించిన ఆడిట్ నివేదిక బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలను యాజమాన్యాలు గోప్యంగా ఉంచడం వల్ల కార్మికుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు భద్రత ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని గనిశెట్టి హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.అప్పారావు, ఎస్.నాగప్పారావు, దొడ్డి అప్పారావు, తాతారావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అక్కాలమ్మ పేరంటాలు తీర్థం



అక్కాలమ్మను దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు

సబ్బవరం: మండలంలోని రావలమ్మపాలెంలో అక్కాలమ్మ తీర్థమహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు పేరంటాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కాలమ్మ జాతరను గ్రామంలోని జక్కానవారి కుటుంబాల ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటక ప్రదర్శన, బాలనాగమ్మ బుర్రకథ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గ్రంథాలయం ప్రారంభం



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పారావు

పరవాడ: పెదముషిడివాడ శివారు గండివానిపాలెంలో ఏర్పాటు చేసిన ఏకలవ్య గ్రంథాలయాన్ని గ్రామ ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకుడు పల్లా అప్పారావు(కబడ్డీ) సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఏకలవ్య గ్రంథాలయాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. నిర్వహణకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఒమ్మి వెంకటరావు, గ్రామ అధ్యక్షుడు కె.సత్యనారాయణ, పార్టీ కన్వీనర్ నందవరపు శ్రీను, గ్రామ పెద్దలు కె.చిన్నారావు, ఎం.అర్జునరావు, బొబ్బరి శ్రీను, వై.రాజు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com